

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,12 సెప్టెంబర్ 2025

8 పేజీలు


# సీఎం అంటే...కామన్ మ్యాన్

## నేను చూసింది..నేర్చుకున్నది

### పాత్రికేయులతో మంత్రి సుభాష్



- ఎరువులు, పురుగుల మందు వ్యాపారులు నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు
- నిబంధనలు ప్రకారమే విక్రయాలు జరపాలి
- నిబంధనలు అతిక్రమిస్తే షాపులు లైసెన్స్ రద్దు చేస్తాం
- ప్రజల మధ్యనే.. ప్రజలతోనే ఉంటాం
- దసరాకు ఆటో కార్మికులకు రూ.15 వేలు
- అధికారులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాలు

**సీఎం అంటే గొప్ప పదవి కాదని కామన్ మ్యాన్ ఒక సాధారణ మనిషిలా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గొప్ప ఆశయంతో ప్రజా సేవకునిగా, రాష్ట్ర అభివృద్ధి ప్రదాతగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని...ఆయన మంత్రివర్గంలో రాష్ట్ర మంత్రిగా నేను నేర్చుకున్నది అదేనని మంత్రిగా కాకుండా ప్రతీ కుటుంబంలో పెద్ద కొడుకులా, ఒక సాధారణ మనిషిలా ప్రజలతోనే... ప్రజల మధ్యనే ఉంటూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాటలోనే మేమంతా నడుస్తున్నామని కార్మిక శాఖ మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు.**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

ఎరువులు,పురుగుల మందులు అమ్మే వ్యాపారస్తులు నిబంధనలు పాటించాలని, వాటిని అతిక్రమిస్తే షాపులు లైసెన్స్‌లు రద్దు చేస్తామని రాష్ట్ర కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. గురువారం రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఇటీవల కాలంలో గడ్డి మందు తీసుకుని చనిపోయేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో మంత్రి సుభాష్ ఆందోళన వ్యక్తం చేశారు. పురుగుమందుల చట్టం 1968 ప్రకారం పురుగుల మందు, గడ్డి మందులు కొనుగోలు చేసే రైతులకు బిల్లులు ఇవ్వాలని, అలాగే రైతుల పాసు పుస్తకాలు చూసి మాత్రమే అమ్మకాలు జరపాలని ఆదేశించారు. ఇప్పటికే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్, కాకినాడ జిల్లా కలెక్టర్ లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. గడచిన ఏడాది కాలంలో రామచంద్రపురం నియోజవర్గంలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ గడ్డి మందు సేవించి సుమారు 35 మంది మృత్యువాత పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల వల్ల విలువైన మనిషి ప్రాణాలతో

- తరువాయి 2లో..



## నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని స్వస్థలాలకు రప్పించిన మంత్రి

### నారా లోకేష్ కృషి అభినందనీయం

- తెలుగువారి గురించి తాపత్రయపడే నాయకుడు నారా లోకేష్
- కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** నేపాల్ రాజకీయ సంక్షోభం నేపథ్యంలో ఆదేశంలో చిక్కుకున్న తెలుగువారిని స్వస్థలాలకు రప్పించడానికి ఎంతగానో కృషిచేసిన రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ పనితీరు అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రశంసించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలుగు వారికి అపద వచ్చిన ప్రతి సందర్భంలో వారిని రక్షించడానికి మంత్రి నారా లోకేష్ ముందుంటారని మరోమారుఈసంఘటనతో రుజువైంద న్నారు. నేపాల్‌లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే క్షణం కూడా ఆలస్యం చేయకుండా మంత్రి లోకేష్ స్పందించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.మంత్రి తన అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని మరీ సచివాలయంలోనే ఉండి రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను వేగవంతం చేశారని తెలిపారు.బాధితులతో ఆయన నేరుగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారని, ఎక్కడెక్కడ ఉన్నారో లోకేషన్

- తరువాయి 2లో..

## తెలుగు ప్రజల కోసం నారా లోకేష్ చూపిస్తున్న తపన, కృషి అభినందనీయం

- నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలకు అండగా నిలిచిన నారా లోకేష్
- కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** నేపాల్‌లో జరిగిన దారుణ ఘటనలో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చూపించిన మానవతా దృక్పథం అభినందనీయమని కాకినడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు వారికి అపద అనగానే, ఆపదలో నిలిచి తక్షణమే సహాయక చర్యలు చేపట్టిన లోకేష్ స్పందన ప్రశంసనీయం అని అన్నారు. నిన్న అనంతపురం పర్యటనను రద్దుచేసి, సచివాలయానికి హుటాహుటిన చేరుకుని రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్‌ను వార్ రూమ్‌గా మార్చి సహాయక చర్యలను సమన్వయం చేసిన తీరు ఆయన మానవతా హృదయాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. బాధితులతో స్వయంగా మాట్లాడి ధైర్యం చెప్పడం, లొకేషన్ కోఆర్డినేట్లతో మ్యాప్ సిద్ధం చేయించడం, ఢిల్లీలోని ఏపీభవనంలో హెల్ప్‌లైన్‌ఏర్పాటు చేయించడం, చిక్కుకున్న వారికిఆహారం,నీరు,వసతి సదుపాయాలు కల్పించడం వంటి ప్రతి చర్యలో లోకేష్‌కి




ప్రజల పట్ల ఉన్న తపన ప్రతిఫలించిందని తెలిపారు. ఇప్పటికే సుమారు 215 మంది తెలుగు ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషించడం ప్రతి తెలుగు మనిషి గర్వించదగ్గ విషయం అని అన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా తెలుగు ప్రజలు ఇబ్బందులుఎదుర్కొన్నా, వారికి అండగా నిలబడటంలో

- తరువాయి 2లో..

## 2025-26 ఖరీఫ్ వరి ధాన్య సేకరణకు

### అధికార యంత్రాంగం సంసిద్ధులవ్వాలి

- ధాన్యం తరలింపుకు జిపిఎస్ ఉన్న వాహనాలనే వినియోగించాలి
- జిల్లా సేకరణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** అక్టోబర్ రెండవ వారం నుంచి ఖరీఫ్ వరి ధాన్యాన్ని సేకరించుటకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 2025-26 ఖరీఫ్ వరి ధాన్య సేకరణ సన్నద్ధతపై జిల్లా సేకరణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... గ్రేడ్ ఏ రకానికి క్వింటాకు 2,389 రూపాయలను, సాధారణ రకానికి క్వింటాకు 2,369 రూపాయలను కనీస మద్దతు ధరగా నిర్ణయిం చినట్లు చెప్పారు. గత సీజన్‌తో పోలిస్తేకనీసం మద్దతు ధర 69రూపాయలు పెరిగిందనితెలియజేశారు.వ్యవసాయశాఖ అంచనాల ప్రకారం ఖరీఫ్ లో ఐదు లక్షల 31 వేల 616 మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి కానుందని చెప్పారు. వరి ధాన్య సేకరణ కు సిబ్బంది కొరత లేకుండా చూడాలని, అవసరమైతే నియామకం చేపట్టాలని సూచించారు. ఈనెలాఖరు కల్లా ఈపంట,ఈ కేవైసీ పూర్తి



చేయాలన్నారు.మిల్లులుసిద్ధంగా ఉన్నాయని సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. మిల్లుల టాగింగ్, తనిఖీ పై దృష్టి సారించాలన్నారు. ధాన్యం తరలించే వాహనాలన్నిటికీ జిపిఎస్ తప్పనిసరిగా ఉండాలన్నారు.గోతాముల కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. గత సీజన్లో మిల్లులకు 3,54,903 మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా, 2,28,806 మెట్రిక్ టన్నుల బియ్యం మాత్రమే వారి నుంచి వచ్చిందని, ఇంకా10,781 మెట్రిక్ టన్నుల బియ్యం

- తరువాయి 2లో..

## గ్రామ, వార్డు, సచివాలయ శాఖ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** గ్రామ,వార్డు సచివాలయాలశాఖ ఉద్యోగుల సమస్యలను 15 రోజుల్లో పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపడతామని గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ద్వారా గండేపల్లి మండలం ఎంపీడీవో కే చంద్ర రావు కి వినతి పత్రం అందించడం జరిగింది. కాకినాడ జిల్లా గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బి జాన్ క్రిస్టోఫర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రతిసారీ ఇంటింటికీ తిరిగి విధులు నిర్వహించడం, క్షేత్రస్థాయిలో తీవ్ర అవమానాలకు గురికావడంతో పాటు ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం వాటిల్లుతుందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇంటింటికీ తిరిగే పనుల నుంచి విముక్తి కల్పించాలని,ఉద్యోగులను మాతృశాఖలకు అప్పగించాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని,అన్ని విభాగాల వారీ ప్రమోషన్స్ ఛానెల్స్ ఏర్పాటుతోపాటు జిల్లాల వారీ సీనియారిటీ జాబితా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు సీనియారిటీ ఆధారంగా పారదర్శక బదిలీలు జరిగే ప్రత్యేక విధి విధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. విద్యార్హతల ఆధారంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విధులు అప్పగించేలా అవకాశాలు కల్పించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామా వార్డు సచివాలయ ఐక్య కార్యాచరణ సమితి బి.జాన్ క్రిస్టోఫర్,గ్రామ వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ అసోసియేషన్,జనరల్ సెక్రటరీ కాకినాడ జిల్లా కె.ప్రసాద్ ,జనరల్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ - జగ్గంపేట యూనిట్‌సిహెచ్. రాజేష్ ట్రెజరర్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ - జగ్గంపేట యూనిట్పి. సతీష్ వైస్ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ - జగ్గంపేట యూనిట్ మరియు గండేపల్లి మండల నాయకులు కంటిపూడి రఘు పి.గోపి , ఎండి.కరీం గండేపల్లి మండల గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృషితో గిరిజన గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కృషితో ప్రత్తిపాడు నియోజకవర్గంలో గిరిజన గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. వివరాల్లోకెళ్తే.. శంఖవరం మండలంలో గిరిజన గ్రామాలైన వేళంగి,పెదమల్లాపురం తదితర గ్రామాలకు నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ కొన్నేళ్లుగా గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పెదమల్లాపురం వెళ్లే రహదారి అత్యంత అధ్వానంగా మారడంతో బస్సు సర్వీసును నిలిపేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఇటీవల శంఖవరం నుండి పెద మల్లాపురం వరకు కొత్త రోడ్డు నిర్మించారు, దీంతో బస్సు సర్వీస్ పునరుద్ధరించాలని కోరుతూ ఈ ఏడాది జులైలో స్థానిక జనసేన నాయకుడు, డిఆర్‌యుసిసి సభ్యులు గొర్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గిరిజన గ్రామాల ప్రజలు కాకినాడ క్యాంపు కార్యాలయంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందించగా, వెంటనే స్పందించిన ఎంపీ ఉదయ్ అప్పటికప్పుడు జిల్లా ఆర్టీసీ ఉన్నతాధి కారులతో మాట్లాడి బస్సు



సర్వీసును వెంటనే పునరుద్ధరించాలని ఆదేశించారు. దీంతో నేటి నుండి కాకినాడ నుండి కత్తిపూడి మీదుగా వేళంగి వరకు రోజుకు రెండు బస్సు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరితగతిన స్పందించి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌కు గిరిజన గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఈతకోట గ్రామంలో 13,14 రేషన్ షాపుల వద్ద స్మార్ట్ కార్డులు పంపిణీ



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో 13-14 రేషన్ షాపుల వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డియే కూటమి ప్రభుత్వం నూతనంగా స్మార్ట్ కార్డులను మంజూరు చేసింది. బుధవారం ఎన్డియే కూటమి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందంరావు చేతుల మీదుగా కార్డుల పంపిణి ప్రారంభించడంతో తహసీల్దార్ బి.ఎమ్.ముక్తేశ్వరరావు ఆదేశాలతో గ్రామాల్లో కార్డుల పంపిణీ నిర్వహించారు. గురువారం నాడు ఈతకోటలోని 13వ రేషన్ షాపు డీలర్ నిచ్చినకోళ్ల వెంకటేశ్వరరావు, 14వ రేషన్ డీలర్ సజ్జా వెంకటలక్ష్మి రేషన్ దుకాణాల వద్ద ఎన్డియే కూటమి నాయకులు, పెద్దలు, అధికారులు చేతులు మీదుగా పంపిణీ నిర్వహించి లబ్ధిదారులకు స్మార్ట్ రైస్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మ, గ్రామ రెవిన్యూ అధికారి వల్లి, టీడీపీ గ్రామ అధ్యక్షులు మిరియాల రాము, బీజేపీ నాయకులు గంధ్రోతు వీరగోవిందరావు, టీడీపీ నాయకులు యర్రంశెట్టి నాగేశ్వరరావు (బుజ్జి), మాసాబత్తుల ఆనందరావు, మట్టా వెంకట రమణ, మార్గాన భాగ్యలక్ష్మి, జనిపిరెడ్డి వెంకట సురేష్, మాజీ ఎంపిటిసి గంధ్రోతు రాజు, మానే రాజు, సజ్జా వీరరాఘవులు, మానే సురేష్, బి.వెంకట నాగబాబు, మహిళలు పాల్గొన్నారు.

## నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని స్వస్థలాలకు రప్పించిన మంత్రి నారా లోకేష్ కృషి అభినందనీయం

మొదటిపేజి తరువాయి

కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారని, ఢిల్లీలోని ఏపీ భవన్ లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎ ారుగుదేశంలో చిక్కుకుపోయిన ప్రజలకు ఆహారం, నీరు, వసతి సదుపాయాలు కల్పించేలా లోకేష్ చర్యలు తీసుకున్నారన్నారు. తన మానవీయ స్పందనతో రాష్ట్ర ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను లోకేష్ చాటి చెప్పారని కొనియాడారు.ేంద్రంఅండతో,సమన్వయంతో నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ ప్రధాన పాత్ర పోషించడం అభినందనీయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి ఎప్పుడు, ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీముందుంటుందన్న విషయం నేపాల్ సంఘటనలో నారా లోకేష్ వ్యవహరించిన తీరు ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు. గతంలో కంబోడియా సైబర్ స్కామ్‌లో భాగంగా కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లతో చిక్కుకున్న మీసాల ఆదిబాబు వంటి తెలుగు యువకులను రక్షించడంలో లోకేష్ కృషి చేశారన్నారు. నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే వైసిపి నాయకుడు జగన్మోహన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదని విమర్శించారు. కనీస మానవతాదృకృథంతో కూడా జగన్ స్పందించలేదన్నారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకుపోయిన తెలుగువారిని తీసుకురావడంలో, గల్ఫ్ దేశాల్లో చిక్కుకుపోయిన వారిని స్వదేశానికి తీసుకురావడంలో చంద్రబాబునాయుడు కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు నేపాల్ నుంచి తెలుగువారికి సురక్షితంగా తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. తెలుగు వారికి అండగా నిలిచేది తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## సీఎం అంటే... కామన్ మ్యాన్

మొదటిపేజి తరువాయి

పాటు, ఆయా కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ఉదహరించారు. పాసు బుక్కులు, బిల్లులు లేకుండా అమ్మకాలు చేసిన షాపులపై చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారస్తులు వ్యవసాయ శాఖ అధికారులతో సహకరించాలని కోరారు. వైసీపీ చేస్తున్న ఎరువులు కొరత అంశంపై మంత్రి సుభాష్ స్పందిస్తూ వైసిపి కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ, అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేనితనంతో విష ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. గత వైసిపి ప్రభుత్వం కంటే మెరుగ్గా రైతుల కోసం 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామన్నారు. వైసీపీలో ఉన్న పేటీఎం బ్యాచ్ సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సంపూర్ణంగా అమలు చేయడంతో జగన్‌కు నిద్ర పట్టట్లేదు అని అందుకే అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్యబడ్డారు. అధికారం లేదని బెంగతో డీలా పడ్డారని జగన్‌కు సానుభూతి వ్యక్తం చేశారు.

**సూపర్ సిక్స్ .. బంపర్ హిట్**

రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకం అమలు పట్ల మహిళా లోకం సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతపురం జిల్లాలో జరిగిన సభకు విచ్చేసి కూటమి ప్రభుత్వానికి జేజేలు పలికారు అన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రభుత్వం రాజీ లేకుండా ముందుకు దూసుకుపోతున్నామన్నారు.

**ఆటో కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం**

స్త్రీ శక్తి పథకం వల్ల ఇబ్బందులు పడుతున్నామని బాధపడుతున్న ఆటో కార్మికులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో జరిగిన సభలో విజినరీ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దసరా పండుగ నాడు ఆటో కార్మికులకు రూ.15 వేలు చొప్పున ఇవ్వనున్నట్టు ప్రకటించారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని గుర్తు చేశారు. ఈ నిర్ణయంతో ఆటో కార్మికులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

**సీఎం అంటే.. కామన్ మ్యాన్**

సీఎం అంటే గొప్ప పదవి కాదని కామన్ మ్యాన్ ( ఒక సాధారణ మనిషి)లా ఉండాలనే ఆశయంతో సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు మంత్రి సుభాష్. ఒక సాధారణ మనిషిలా ప్రజలతోనే.. ప్రజల మధ్యనే ఉండాలనే ఆయన బాటలో మేమంతా నడుస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో భేరీజు వేసుకుంటూ సువర్ణాంధ్రప్రదేశ్ సాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో రేయింబవళ్లు కష్టపడుతున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు ప్రజల సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు బొండా వెంకన్న, కొత్తపల్లి మురర్జీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల కోసం నారా లోకేష్ చూపిస్తున్న తపన, కృషి అభినందనీయం

మొదటిపేజి తరువాయి

తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఈ ఘటన మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు.అయితే జగన్మోహన్ రెడ్డి, వైసిపి మాత్రం కనీస స్పందన చూపకపోవడం మానవతా రహిత వైఖరికి నిదర్శనం అని విమర్శించారు. చివరి వ్యక్తి వరకు స్వస్థలాలకు తీసుకువచ్చే బాధ్యతను స్వయంగా భుజాన వేసుకున్న లోకేష్ నిజమైన నాయకుడిగా నిలిచారని, తెలుగు ప్రజలందరూ ఆయనపై గర్వపడుతున్నారని జ్యోతుల నవీన్ తెలిపారు.

## 2025-26 ఖరీఫ్ వరి ధాన్య సేకరణకు అధికార యంత్రాంగం సంసిద్ధులవ్వాలి

మొదటిపేజి తరువాయి

రావాల్సి ఉందని దీనిని త్వరితగతిన రికవరీ చేయాలని ఆదేశించారు.ఈసమావేశంలో ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్..మాధవరావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎం. వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వి. పార్వతి, జిల్లా మేనేజర్ (సి ఎస్) బి.గణేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి కె సురేష్ , లీగల్ మెట్రాలజీ శ్యాముూల్ రాజ్, కార్మిక శాఖ,ఎఫ్‌సిఐ అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కృషితో నేపాల్ నుంచి స్వస్థలాలకు తెలుగు ప్రజలు

**- ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్నా ఆపదంటే ముందుంటున్న నారా లోకేష్ కృషికి అభినందనలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తెలుగు వారికి అపద అనే పదం వినబడితే చాలు నన్ను దాటి వారిని టచ్ చేయాలనే విధంగా మానవతా దృక్పథంతో ఆపదకే అడ్డుగా నిలిచారు. నారా లోకేష్ అని అన్నారు. నేపాల్‌లో జరుగుతున్న మారణోమంలో తెలుగు వారు ఉన్నారని తెలియగానే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా స్పందించారు. అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని, ఉదయాన్నే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారు. రియల్టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ మార్చి సహాయక చర్యలను వేగవంతంచేశారు.బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఎక్కడెక్కడ ఉన్నారో లొకేషన్ కోఆర్డినేట్లతో సహా మ్యాప్ సిద్ధం చేయించారు. కేంద్రం అండతో.. సమన్వంతో ఈ ఆపదలో ఉన్న ఒక్కొక్కరినీ సురక్షితంగా రక్షించడానికి లోకేష్ పక్కా వ్యూహంతో ముందుకు కదిలారు. నేపాల్లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మన జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యులు,



నాకు మిత్రులు సానా సతీష్ ప్రత్యేక విమానం ఏర్పాటుచేసి 215 మందిని ఇండియా తీసుకురావటంలో సహకరించిన సతీష్‌ను అభినందించారు.నేపాల్లో తెలుగువారు చిక్కుకుంటే జగన్ రెడ్డి నుంచి కనీస స్పందన లేదు. మానవతాదృక్పథంతో కూడా వ్యవహరించలేదు కానీ నిబద్ధతతో రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తున్న ముఖ్యమంత్రిని ఎందులో కన్నా దూకి చనిపో అని ప్రేరేపించిన జగన్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన న్యాయస్థానానికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పైడిపాల సూరిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, బద్ది సురేష్, తుమ్మల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అవకతవకలను నిర్మూలించేందుకే స్మార్ట్ కార్డులు -కొత్తపేట ఆర్డీవో శ్రీకర్



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం పేదలకు ఇస్తున్న నిత్యావసర సరుకులు పంపిణీలో అవకతవకలను పూర్తిగా నిర్మూలిస్తూ అత్యంత పారదర్శకంగా ఉండేలా స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని స్థానిక ఆర్డీవో పి.శ్రీకర్ తెలిపారు.గురువారం స్థానిక కొత్తపేటలోని చౌక ధరల దుకాణం వద్ద పాత రేషన్ కార్డులు స్థానే కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీలో లోపాలు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలన్న ధ్యేయంతో ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రేషన్ పేరుతో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.దీని ద్వారా లబ్దిదారులు ఎక్కడ ఏయే నిత్యావసర సరుకులు తీసుకున్నారో కూడా తెలుస్తుందన్నారు.దీని ద్వారా పూర్తి పారదర్శకంగా లోపాలు లేకుండా డీలర్లు కూడా ఎలాంటి అక్రమాలు చేయకుండా ఈ విధానం ఉంటుందన్నారు.ప్రతీ లబ్దిదారుడు లేదా వారి కుటుంబసభ్యులు వేలిముద్ర ద్వారా మాత్రమే నిత్యావసర సరుకులు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వై.రాంబాబు,ఆర్.ఐ రవిశంకర్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఆధ్వర్యంలో గ్రామ మహోత్సవం

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామ మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆఫర్ చేసే పలు పథకాలు, వారు అందించే సేవలు గురించి బ్రాంచ్ మేనేజర్ టి.మురళీమోహన్ ప్రజలకు, వ్యాపారులకు వివరించారు. అలాగే బ్యాంకు ద్వారా వ్యక్తిగత రుణాలు, హెూమ్ లోన్స్, గోల్డ్ లోన్స్, కార్ లోన్స్, టూ వీలర్ లోన్స్, ఫోర్ వీలర్ లోన్స్, ట్రాక్టర్ లోన్స్, కిసాన్ గోల్డ్ కార్డ్, బిజినెస్ లోన్స్, ఎల్‌ఏపి లోన్స్, ఓడి లోన్స్ వంటి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ సేవలను వివరించారు. కాగా క్రెడిట్ కార్డ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, నివా, భూప హెల్త్, మ్యూచువల్ ఫండ్స్ వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి “స్ఫూర్తి పథం” కార్యక్రమం ప్రారంభం

**- చిన్నారుల బంగారు భవిష్యత్తుకై జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి వినూత్న ఆలోచన**
**- రామకృష్ణ మిషన్ సహకారంతో 20వ తేదీ నుంచి ప్రతి శనివారం స్ఫూర్తిదాయక ప్రసంగాలు**
**- వివేకానంద చికాగో ప్రసంగం రోజునీ పురస్కరించుకుని విద్యార్థులతో వెబ్ ఎక్స్ ద్వారా కలెక్టర్ ముఖాముఖి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి “స్ఫూర్తి పథం” అనే వినూత్న కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 213 ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ పి ప్రశాంతి ముఖాముఖి మాట్లాడి, సందేశం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, క్రమశిక్షణ, స్థితప్రజ్ఞత, విశాల దృక్పథం, సామాజిక స్పృహను పెంపొందించ డానికి ఈ కార్యక్రమం దోహదం చేస్తుందని పేర్కొన్నారు. సెల్‌ఫోన్ల వల్ల చదువుపై దృష్టి తగ్గడం, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో స్వామి వివేకానంద బోధనలు విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపిస్తాయని చెప్పారు. “బలమే జీవనం, బలహీనతే మరణం” అన్న వివేకానంద సందేశాన్ని గ్రహించి విద్యార్థులు బలహీనతను వదిలి ధైర్యంతో, లక్ష్య సాధనతో ముందుకు సాగాలని సూచించారు. క్రమశిక్షణతో వ్యక్తిగతం, సామాజిక



జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించి భవిష్యత్తులో సమాజానికి మంచి సేవలు చేయవచ్చని కలెక్టర్ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రామకృష్ణ మిషన్ స్వామి పరిజ్ఞేయానందజీ , మహారాజ్ , స్వామి సేవ్యానందజీ మహారాజ్ లకు ప్రసంగించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలు రూప కల్పన చేసి, అలాగే నెల రోజులుగా ఈ కార్యక్రమం కోసం కృషి చేసిన రామకృష్ణ మిషన్ అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ, కార్యదర్శి స్వామి శ్యావియానంద మహారాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి కె. వాసుదేవరావు లను కలెక్టర్ అభినందించారు. “స్ఫూర్తి పథం” కార్యక్రమంలో భాగంగా 20వ తేదీ నుంచి ప్రతి శనివారం రామకృష్ణ మిషన్ స్వామీజీలు విద్యార్థులకు స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజమండ్రి రామకృష్ణ మిషన్ అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్, కార్యదర్శి స్వామి సేవ్యానందజీ మహారాజ్, జిల్లా పాఠశాల విద్యాధికారి డి. వాసుదేవరావు, జిల్లాలోని 213 పాఠశాలల విద్యార్థులు వెబ్ ఎక్స్ ద్వారా పాల్గొన్నారు.

## కాకినాడ కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ కస్టమ్స్ బ్రోకర్స్ అసోసియేషన్ 48వ వార్షిక జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలు కొనసాగుతుంది. అధ్యక్షులుగా అశోక ఇంటర్నేషనల్ అధినేత మండవ సత్యనారాయణ ఎన్నికయ్యారు. రోటరీ క్లబ్ కాకినాడ సెంట్రల్ పూర్వ అధ్యక్షులుగా సేవలందిం చడమే అసోసియేషన్‌కి గత 17 సంవత్సరాలుగా అధ్యక్ష బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి అందరి చేత మన్ననలు పొందిన మండవ సత్యనారాయణ తిరిగి అధ్యక్షులుగా ఎన్నిక య్యారు. కార్యదర్శిగా శ్రీరామ్ భగవతి, ఉపాధ్యక్షులుగా ఏ.వి.చలం, సంయుక్త కార్యదర్శిగా ఆర్.శేషగిరిరావు, కోశాధికారిగా బి.రవి, కార్యవర్గ సభ్యులుగా సి.నరసింహారావు, మురళీకృష్ణ, రమణ, నగేష్, పి.వి.రావు, కుమార్‌లు ఎన్నికయ్యారు. కాకినాడ పోర్ట్ నుండి జరిగే ఎగుమతులు మరియు దిగుమతులు ఈ సంఘానికి చెందిన సభ్యులు ద్వారా నిర్వహించబడుతుంది.

ఫెడరేషన్ ఆఫ్ ఫ్రైట్ ఫార్వర్డ్ అసోసియేషన్ ఇన్ ఇండియా జాతీయ సంఘానికి దేశవ్యాప్తంగా 31 సంఘాలతో ఎపెక్స్ బాడీతో పనిచేస్తూ ఉంటుంది. అందులో కాకినాడ అసోసియేషన్‌కి చెందిన అధ్యక్షులు మండవ సత్యనారాయణ, కార్యదర్శి శ్రీరామ భగవతి, ఉపాధ్యక్షులు ఏ.వి.చలంలు కార్యవర్గ సభ్యులుగా జాతీయ కమిటీలో కొనసాగుతారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం



**పెద్దాపురంరూరల్,మేజర్‌న్యూస్:** పరిశుభ్రతతో ఆరోగ్యకర సమాజం సాధించుకోవచ్చని పంచాయతీ సెక్రటరీ ఎండి షావలి అన్నారు గురువారం పెద్దాపురం మండలం చంద్రమాంపల్లి గ్రామంలో జిల్లా, మండల అధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలకు తడి-పొడి చెత్తను వేరు చేయడం, సక్రమంగా నిర్వహిం చుకోవడం ఎంత ముఖ్యమో పంచాయతీ సెక్రెటరీ ప్రజలకు వివరించారు . ఇంటి స్థాయిలోనే చెత్త వర్గీకరణ చేయడం వలన గ్రామం శుభ్రంగా ఆరోగ్యంగా మారుతుందని, పరిశుభ్రతలో ప్రతి ఒక్కరి బాధ్యత అవసరమని వివరించారు. అలాగే గ్రామ అభివృద్ధిలో ప్రజల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ ముందుకు వస్తేనే శాశ్వత పరిశుభ్రత సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామస్తులలో అవగాహన పెంచి పరిశుభ్రతపై చైతన్యం కలిగించారు.


# తుని పురపాలక సంఘం

ఆర్.ఓ.సి. నెం: 63/2000-ఎ2 తేది. 11.09.2025

బహిరంగ వేలము నోటీసు

తుని పురపాలక సంఘ ఆధీనములో గల శ్రీనివాసా థియేటర్ ఎదురుగా గల మున్సిపల్ షాపు నెం.108 నుండి 113 వరకు, 115 నుండి 122 వరకు, మరియు గడ్డి మార్కెట్ యందు 85 నుండి 92 వరకు గల షాపులు తేది. 31-05-2025 మరియు 31-12-2025తో గరిష్ట కాలపరిమితి 25 సం॥లు పూర్తి అగుచున్నందున అర్హత గల షాపు రూములకు తేది. 15-09-2025 ఉదయం గం.11.00లకు పురపాలక సంఘ కార్యాలయము నందు బహిరంగ వేలం నిర్వహించబడును.

ఇతర వివరముల కొరకు మున్సిపల్ రెవెన్యూ అధికారి / రెవెన్యూ ఇన్‌స్పెక్టరు వార్లను గానీ లేదా సంబంధిత గుమాస్తా వారిని గాని కార్యాలయ పనివేళల యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం// ఎ.వెంకటరావు,
కమిషనరు,
తుని పురపాలక సంఘం


# గత వైసిపి ప్రభుత్వ హయాంలో రేషన్ మాఫియా అక్రమాలు

- పేదల బియ్యం పక్కదారి.. విదేశాలకు ఎగుమతి
- స్మార్ట్ కార్డులతో రేషన్ అక్రమాలకు చెక్కు
- స్మార్ట్ రైస్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో మంత్రి సుభాష్



కె.గంగవరం, మేజర్ న్యూస్ : గత వైసీపీ ప్రభుత్వంలో రేషన్ మాఫియా ఆగడాలకు అంతులేదని, పేదల బియ్యం పక్కదారి పట్టించి విదేశాలకు ఎగుమతులు చేశారని, కూటమి ప్రభుత్వం రేషన్ అక్రమాలకు చెక్ పెట్టే విధంగా రూపొందించిన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ నుండి అయినా రేషన్ పొందేందుకు లబ్దిదారులకు అవకాశం కల్పించామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. గురువారం కె.గంగవరం మండలం కుందూరు గ్రామంలోని రేషన్ డిపోలో స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని స్మార్ట్ కార్డులను రామచంద్రపురం ఆర్డిఓ దేవరకొండ అఖిల, జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ఉదయ భాస్కర్ కార్డుదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సరికొత్తగా క్యూఆర్ కోడ్ ఆధారిత రేషన్ కార్డులను రూపొందించిందన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా నివారించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల వినూత్న విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. రేషన్ బియ్యం దుర్వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించి అక్రమాలకు చెక్ పెడుతూ స్మార్ట్ కార్డులు రూపొందించినట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టించి విదేశాలకు ఎగుమతి చేసి పేదల కడుపు కొట్టారన్నారు. ఆర్డీవో అఖిల మాట్లాడుతూ ప్రతి కార్డులో క్యూఆర్ కోడ్ ఉంటుందని, కార్డు ద్వారా రేషన్ తీసుకున్న వెంటనే రాష్ట్ర జిల్లా స్థాయిలో అధి కారులకు సమాచారం అందేలా వ్యవస్థను ప్రభుత్వం తయారు చేసి నట్లు తెలిపారు. ప్రస్తుతం 65 ఏళ్ల దాటిన వయో వృద్ధులకు వికలాంగులకు ఇంటింటికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ జరుగు తుందన్నారు. ఇలా ఆధునిక సాంకేతికతను ఉపయోగించి రేషన్ పంపిణీలో పారదర్శకత, సమర్థత పెంచడమే లక్ష్యంగా ఈ కార్డులను రూపకల్పన చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ ఉదయ భాస్కర్, ఎమ్మెస్ఓ, రెవెన్యూ, సివిల్ సప్లైస్ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు మేడిశెట్టి రవికుమార్, సలాది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గురువారం పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ను ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పెద్దాపురం కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ వినతిపత్రంలో ప్రధానంగా పెద్దాపురం పట్టణ విస్తరణ జనాభా విస్తరించింది కాబట్టి వాటికి అనుగుణంగా పారిశుద్ధ్య విభాగంలో కార్మికుల సంఖ్య పెంచాలని కోరగా వచ్చే నెలలో మరో 20 మంది కార్మికుల్ని తీసుకునే విధంగా టెండర్లు పిలుస్తున్నామని తెలియజేయడం జరిగింది ప్రతి నెల ఒకటో తేదీ న జీతాలు కార్మికుల కు అందే విధంగా చేయాలని, పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలు అందచేయాలని, అలాగే సభ్యులు కు నూనె,చెప్పులు అందించాలని కార్మికులు వినతిపత్రంలో తెలియపరచడం జరిగింది పై సమస్యలకు కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, సిరిపరపు శ్రీనివాస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వర్రె గిరిబాబు శివకోటి అప్పారావు దొండపాటి శేఖర్ సతీష్ ముత్యాల సత్యనారాయణ భవాని దుర్గ భవాని చిన్న దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వాడిగా వేడిగా పెరవలి మండల సర్వసభ్య సమావేశం



- ఎస్ఎస్ సి ఫలితాల్లో జిల్లా పాస్ పర్సెంటేజ్ కన్నా పెరవలి మండల పాస్ పర్సంటేజ్ తక్కువ ఉండటంపై ప్రశ్నించిన ఎంపీపీ
- పెరవలి మండల వ్యాప్తంగా రెవెన్యూ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు సమన్వయం లేదు : ఎమ్మార్వో కే నిరంజన్
- గత సమావేశాల్లో సమస్యలను పరిష్కరించిన ఎంపీడీవోను అభినందించిన సభ్యులు

పెరవలి, మేజర్ న్యూస్ : మండల సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 11వ తేదీ గురువారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎంపీటీసీలు సర్పంచులు తమ ప్రశ్నలతో అధికారులను ఉక్కిరిబిక్కిరి చేశారు. పెరవలి మండల పరిషత్ అధ్యక్షులు కార్చెర్ల సీతారామ ప్రసాద్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా పాస్ పర్సంటేజ్ కన్నా పెరవలి మండలంలో పాస్ పర్సంటేజ్ తక్కువగా ఉందని దీనికి కారణాలు ఏమిటని ఎంఈఓ బాలసుబ్రమణ్యంను ప్రశ్నించారు. ప్రకృతి వ్యవసాయం పై ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలపై సెక్షన్ నిమిత్తం ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేస్తుందని అయితే సరైన ఫలితం రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రకృతి వ్యవసాయ శాఖకు చెందిన ఉన్నతాధికారులు ఎవరు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని దిగువ శ్రేణి సిబ్బంది మాత్రమే ప్రజల్లో ఉంటున్నారని ఆయన అన్నారు. పెరవలి తాసిల్దార్ కే నిరంజన్ మాట్లాడుతూ పెరవలి మండల వ్యాప్తంగా 23,153 కార్డులు ఉన్నాయని స్మార్ట్ రేషన్ కార్డులు 22,962 వచ్చాయని వాటిలో 90 శాతం పంపిణీ పూర్తయిందని 276 కార్డులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. పెరవలి మండల వ్యాప్తంగా ఇంటింటికి రేషన్ సరుకులు 3420 మంది కార్డుదారులకు అందిస్తున్నామని వాటిలో ఏమన్నా ఫిర్యాదులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. పంచాయతీ సెక్రటరీలకు రకరకాల సర్వేల వల్ల పని ఒత్తిడి భారం పెరిగిందని సర్వేల విషయంలో పెరవలి మండల వ్యాప్తంగా రెవెన్యూ సిబ్బందికి పంచాయతీ సెక్రటరీలకు సమన్వయ లోపం ఉందని దీనిపై తాను ఎంపీడీవో పద్మజతో చర్చించి ఇరు శాఖల అధికారులు సమన్వయంగా పని చేసే విధంగా చూస్తామన్నారు. ఎంపీడీవో కేయుఆర్ పద్మజ మాట్లాడుతూ సభలో గౌరవ సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలు అన్నిటిని నోట్ చేసుకుని వచ్చే సమావేశాల్లోపు పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు.

## 15న భవనిర్మాణ కార్మికుల కమిషనరేట్ ముట్టడి జయప్రదం చేయండి




పెద్దాపురం, మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15న రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్ పిలుపునిచ్చారు.

ఏ. పి బిల్డింగ్ అండ్ అధర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) సమావేశం వడ్డి సత్యనారాయణ అధ్యక్షతన యాసలపు సూర్యారావు భవనం లో జరిగింది. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును నిలుపుదల చేస్తూ మెమో విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల ముందు సంక్షేమ బోర్డు పునరుదరిస్తా మని హామీ ఇచ్చారని అన్నారు. కానీ కనీసం మాట్లాడడం లేదన్నారు. ఇప్పటికే కార్మిక శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి లను కలిశామని, రాష్ట్ర ముఖ్యమంత్రికి అనేక సార్లు విన్నవించామని తెలిపారు. అందుకే కార్మిక శాఖ రాష్ట్ర కార్యాలయని సెప్టెంబర్ 15న ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని భవన నిర్మాణ కార్మికులు అందరూ జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గునిరి రమణ, తైనాలా శ్రీను, నీలం శ్రీను, వామిశెట్టి స్వామి, సత్యనారాయణ, ధర్మ రాజు, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెరవలిలో పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ ప్రోగ్రాం



పెరవలి,మేజర్న్యూస్:మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెప్టెంబర్ 11వ గురువారం తేదీ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరవలి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ,ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారని, శిక్షణ విజయవంతంగా పూర్తి చేశామని ఎంపీడీవో పెరవలి కేఉమారాజ్యలక్ష్మి పద్మజ తెలియజేశారు.

## మెడికల్ కాలేజీలపై కూటమి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా బిఎస్పి నిరసన



పెరవలి,మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటికరణ చెయ్యడాన్ని నిరసిస్తూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11వ తేదీ గురువారం పెరవలి తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి అనంతరం తాసిల్దార్ కే నిరంజన్కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ 7మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పిపిపి మోడల్లో నిర్మాణం చేసే నిమిత్తం కేబినెట్ తీర్మానం చేసి ప్రభుత్వం తమ బాధ్యతలు నుండి తప్పుకోవడన్ని తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం కేబినెట్ మీటింగ్ లు పెట్టిన ప్రతీ సారి కార్పొరేటు శక్తులకు భూములు ఫ్రీగా ఇవ్వడానికి మాత్రమే కేబినెట్ మీటింగ్లు పెడుతున్నట్లు ఉందని. మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం వల్ల పేద మెడికల్ విద్యార్థుల తీవ్రంగా నష్టపోతారు అని, సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే కేబినెట్ తీర్మాన్ని వెనక్కి తీసుకోవాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చిత్రసేను, ఏలూరి అశో క్ కుమార్,సిర్రా.రాజు, చల్లాబత్తుల సత్యనారాయణ, నల్లి రమేష్ బాబు, బయ్యే మునీంద్ర,బత్తిన ఆశీర్వదం,పండా. శ్రీలక్ష్మి, బద్దా జాన్, గొల్ల ధనరాజు, కప్పల. ఇజ్రాయెల్, పెర్ల. చిరంజీవి, బద్దా ప్రసాద్, గంగులూరి సత్తిరాజు, వీరవల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

# మంచి సేవలు అందిస్తే ప్రజల్లో గుర్తింపు





**– నూతన ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలకు మంచి సేవలు అందించిన ఏ అధికారికైనా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందని రంపచోడవరం ఐటీడీఏ నూతన ప్రాజెక్ట్ అధికారి స్వరణ్ రాజ్ అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాలులో బదిలీపై వెళ్తున్న ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి నూతన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలంను గజమాలతో నూతన ప్రాజెక్ట్ అధికారి, ఐటిడిఏ ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన ప్రజల సమస్యలు పరిష్కరించిన ఏ ప్రాజెక్టు అధికారికైనా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.

ఏజెన్సీలో ఇప్పటివరకు పనిచేసిన ప్రాజెక్ట్ అధికారి చేసిన పనులను వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అదేవిధంగా ప్రజాప్రతినిధులు ప్రశంసించడం చాలా సంతోషకరమైన విషయమ న్నారు. బదిలీపై వెళుతున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ తన ఆత్మీయ వీడ్కోలు సభకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు వచ్చిన వారందకీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. వివిధ శాఖల అధికా రులతో ఒక టీం వర్క్ ద్వారా అభివృద్ధి పనులు చేయడం జరిగిం దన్నారు. తాను 13 నెలల పది రోజులు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా పనిచేయడం జరిగిందని ఆయన తెలిపారు. తన హయాంలో వై.రామవరం మండలాన్ని రెండు మండలాలుగా విభజించి గుర్తేడు మండలం తన హయాంలోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేయడం జరిగిందని, అదేవిధంగా గుర్తేడు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని, ఈ కొత్త మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలకు వివిధ రకాలైన ప్రభుత్వ సేవలు ఎప్పటికప్పుడు అందించే విధంగా సులభతరం అవుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో 120 పంచాయితీల పరిధిలో గ్రామాలలో గ్రామ సభలు తీర్మానం చేసుకునే విధంగా పీసా చట్టం ద్వారా తీర్మానాలు నూతనముగా ఎన్నుకోబడిన పీసా ఉపాధ్యక్షులకు, పీసా కార్యదర్శులకు ఐటీడీఏ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ముస్కా ద్వారా ఏజెన్సీ ప్రజలకు మంచి వైద్య సేవలు అందించుచున్నందుకు కేంద్ర ప్రభుత్వం రంపచోడవరం ఏరియా ఆసుపత్రిని పరిశీలించి బృందం ద్వారా రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. పీఎం జన్మన్ పథకం ద్వారా మారుమూల గ్రామాల గిరిజనులకు విద్య వైద్యం కరెంటు రహదారులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని జీడి మామిడి పిక్కల రైతులకు ఈ ప్రాంతంలోనే జీడిమామీడి పిక్కల ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏజెన్సీ గిరిజన ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. మారేడుమిల్లి వై.రామవరం మండలాలలో రబ్బరు తోటల అభివృద్ధికి రబ్బరు ప్రోసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు రబ్బరు బోర్డు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన రబ్బర్ రైతులు అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం కేంద్రాన్ని మున్సిపాలిటీగా చేసే విధంగా పై అధికారులతో సంప్రదించడం జరిగిందని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజన ప్రజల సమస్యలు తెలుసుకుని బదిలీపై వెళుతున్న ప్రాజెక్ట్ అధికారి సమస్యలు పరిష్కరించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఎన్నో విషయాలు బదిలీపై వెళ్తున్న ప్రాజెక్ట్ అధికారి ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రజల సమస్యలు ఏ అధికారి అయినా పరిష్కరించిన యెడల ప్రజల్లోనూ, సంబంధిత అధికారులకు మంచి పేరు ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి. అంబేద్కర్, సబ్ డిఎఫ్ఓ అనుష, డిప్యూటీ డైరెక్టర్లు రుక్మాండయ్య, షరీఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, సుబ్బయ్య, పీహెచ్ఓ దేవదానం, పిఏఓ రాంబాబు, ఎస్ఓ మార్తమ్మ, తహసిల్దార్లు సిహెచ్ శ్రీనివాసరావు, బాలాజీ, సత్యనారాయణ, దొరడియా, ప్రజాప్రతినిధులు స్వప్న కుమారి, కారం సురేష్, దంగేటి సత్తిబాబు, ఎంపీడీవోలు, సిడిపివోలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ప్రాజెక్ట్ అధికారిని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సాలువాతో పూలమాలలతో సన్మానించడం జరిగింది.

## గ్రీన్ ఫీల్ అంధుల పాఠశాలలో ఘనంగా ఎమ్మెల్యే పంతం నానాజీ జన్మదిన వేడుకలు







**– కేక్ కట్ చేసి పిల్లలకు బిస్కెట్స్ చాక్లెట్స్ రొట్టెలు పంపిణీ చేసిన జనసేన నేత సలాది**

**– అన్నదానం ఏర్పాటుచేసిన అవంతి ఎలైట్ మాజీ ప్రెసిడెంట్ ఆర్.ఎస్.ఎన్. మూర్తి**

**– అసెంబ్లీలో విలీన గ్రామాలపై ప్రజా సమస్యలను ప్రస్తావించిన ఘనుడు పంతం : సలాది**

**– ఆ కలియుగదేవం వెంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలు ఎమ్మెల్యే నానాజీకి కలగాలి : జర్నలిస్ట్ బిందాన సురేష్**

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీ జన్మదినం సందర్భంగా తిమ్మాపురం లో స్థానిక గ్రీన్ ఫీల్డ్ అంధుల పాఠశాలలో జనసేన సీనియర్ నాయకులు, వలసపాకల మాజీ ఉపసర్పంచ్, ఉభయగోదావరి జిల్లాల రాధా రంగ మిత్ర మండలి అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది సలాది శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సోషల్ యాక్టివిస్ట్ బిందాన సురేష్, జనసేన నాయకులు సలాది నాగబాబు, అవంతి ఎలైట్ మాజీ ప్రెసిడెంట్ ఆర్ ఎస్ ఎన్ మూర్తి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ముందుగా జనసేన జెండా ఆకృతిలో ఉన్న కేకును అంధుల మధ్య పిల్లలతో కట్ చేయించి వారికి బిస్కెట్ ప్యాకెట్స్ మిఠాయిలు చాక్లెట్స్ రొట్టెలు పంపిణీ చేశారు. పిల్లలు హ్యాపీ బర్త్డే ఎమ్మెల్యే పంతం నానాజీ సార్ అంటూ జై జైలు కొట్టారు. అనంతరం అవంతి నగర్ లో ఉన్న తిమ్మాపురం అవంతి ఎలైట్ మాజీ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి, వారి కుటుంబ సభ్యులతో వచ్చి ఎమ్మెల్యే నానాజీ జన్మదిన సందర్భంగా పిల్లలకు భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సలాది మాట్లాడుతూ ఎమ్మెల్యే నానాజీ అసెంబ్లీలో మొట్టమొదటిసారిగా మాట్లాడుతూ రూరల్ మండలంలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించని ఆరు గ్రామాలపై ఎన్నికల నిర్వహించాలని, లేకుంటే కాకినాడ నగర కార్పొరేషన్‌లో కలపాలని ఆయన స్పీకర్‌ని కోరిన ఘనుడుగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వర్కింగ్ జర్నలిస్ట్ బిందాన సురేష్ మాట్లాడుతూ ఆ కలియగ దైవం వెంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ఎమ్మెల్యే నానాజీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అనంతరం అన్నదాత ఆర్ఎస్ఎన్ మూర్తి, వారి సతీమణి మాట్లాడుతూ ఈరోజు చాలా శుభదినం అని, వేరే దేశంలో ఉన్న మా అల్లుడు ముత్యాల పూర్ణ శేఖర్ ఆదేశాలతో ఎమ్మెల్యే పుట్టినరోజు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో సలాది యూత్ కట్ట చిన్న, దోనబోయిన నరేంద్ర, బ్రహ్మదేవు సతీష్, గ్రీన్‌ఫీల్డ్ ఇంచార్జ్ జొన్నాడ రమణమూర్తి, కేర్ టేకర్ లోవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కూటమి నాయకులు, వాడపల్లి ఆలయానికి కాబోయే చైర్మన్ ముదునూరి వెంకటరాజు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్రి రాజు లు అన్నారు. గురువారం ఆత్రేయపురంలో స్మార్ట్ కార్డ్ పంపిణీలో తాసిల్దార్ రాజేశ్వరరావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలోనే 92,151 మందికి ఈ స్మార్ట్ కార్డులు అందిస్తున్నట్లు, ఇందులో రావులపాలెం మండలంలో 26,739 మందికి, ఆత్రేయపురం మండలంలో 21,306 మందికి, కొత్తపేట మండలంలో 23,888 మందికి, ఆలమూరు మండలంలో 20,056 మందికి ఈ స్మార్ట్ కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో పరంజ్యోతి, గ్రామస్తులు, డీలర్లు ఉన్నారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎస్.జవహర్



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం మాజీ మంత్రి, ఎస్సీ కమిషన్ చైర్మన్ (కేబినెట్ ర్యాంక్) ఎస్.జవహర్ దర్శనార్థం శ్రీ స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు దేవస్థానం కార్యనిర్వహణకారి వీర్ల సుబ్బారావు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం అందించగా కార్యనిర్వహణకారి వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఏఈఓ దామేర కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## కే.ఎన్.పురం గ్రామంలో ఆది కర్మ యోగ అభియాన్ మిషన్ కార్యక్రమం ప్రారంభం



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం రాయన్నపేట పంచాయతీ కొత్తూరు నారాయణ పురంలో ఆది కర్మ యోగ అభియాన్ మిషన్‌ను కొత్తూరు నారాయణపురంలో ఆది కర్మ యోగ మోడల్ విలేజ్ యాక్షన్ ప్లాన్ తయారు కోసం ప్రజల సమక్షంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరు కలిసి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు చర్చించారు. స్పెషల్ అధికారి ఎంపీడీవో ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ మన గ్రామాన్ని మోడల్ విలేజ్ అభివృద్ధి చేయడం కోసం గ్రామ ప్రజలందరూ అందరు కలిసి విలేజ్ డెవలప్మెంట్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశామని, ముందుగా సిసి రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్, డిజిటల్ లైబ్రరీ, పంట బోర్లు, గిడ్డంగులు, యూత్ ట్రైనింగ్ సెంటర్, మహిళలకు కొవ్వొత్తులు తయారీ మిషన్, పేపర్ ప్లేట్స్ తయారీ మిషన్, కరెంటు సప్లై లేని చోట స్తంభాలు ఏర్పాటు చేయటం, గుడి చుట్టూ ప్రాంగణంలో పార్కు నిర్మించడం, జిసిసి గోడం, జంగిల్ చెరువు & మేడిగట్టు చెరువు చెరువులకు పూడిక తీయించడం, పాఠశాలకు వంట షెడ్డు నిర్మించడం, డ్రైన్ నిర్మించడం, అంగన్వాడీ కొత్త భవనం, కొత్తమరుగుదొడ్లు, ప్రతి ఒక్కరికి నూతన గృహాలు మంజూరు చేయాలని, స్మశాన వాటిక రహదారి, ప్రతి సంవత్సరం 10 ముఖ్యమైన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇలా ఐదు సంవత్సరాలలో ఇప్పుడు గుర్తించిన పనులు పూర్తి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆది కర్మ యోగి అభియాన్ మిషన్ ద్వారా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అలివేలు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ స్వరూప్, పిసా కమిటీ సభ్యులు గొంది వెంకటేశ్వర్లు, సీసం ఏడుకొండలు, ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శంకరయ్య, సచివాల సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# గోతులు మయంగా ఉన్న రహదారి సమస్య పరిష్కారానికై కదలిరండి

**– ఆదివాసి జేఏసి నేతలు పిలుపు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గోతులు మయంగాచెరువులను తలపిస్తున్న ఏలేశ్వరం నుండి గొంటివానిపాలెం, జె అన్నవరం వరకు రహదారి నిర్మాణ సమస్య పరిష్కారం కొరకు ఏజెన్సీ వాసులు కదలి రావాలని ఆదివాసీ జెఏసీ జిల్లా నాయకులు వంతు బాలకృష్ణ గురువారం పిలుపునిచ్చారు. ఈ మేరకు రాజవొమ్మంగిలో జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా నాయకులు వంతు బాలకృష్ణ మాట్లాడుతూ. రహదారి సమస్య పరిష్కారం కొరకు రహదారిపై ఈనెల 12న రాస్తారోకో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గిరిజన గ్రామాల వాసులు తరలి రావాలని పిలుపునిచ్చారు.చలో గొంటువాని పాలెం కార్యక్రమానికి జేఏసీ నేతలు గురువారం రాజవొమ్మంగి లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ రహదారిపై ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు ప్రయాణికులు,ప్రజా సంఘాలు,ఆదివాలసీలు, గిరిజన సంఘాలు నాయకులు,అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రహదారి ఎక్కడపడితే అక్కడ పెద్ద పెద్ద గోతులు పడి అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది అన్నారు. వాహనదారులు గోతిలో పడి ప్రమాదాలకు గురవుతున్నారని ముఖ్యంగా గర్భిణీలు అత్యవసర రోగులు నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వాలు కానీ, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఈ పోరాటానికి దిగడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని కోరారు.

అలాగే 12న రహదారి మీదుగా ప్రయాణించే ప్రయాణికులు, వాహనదారులు అసహనాన్ని గురికాకుండా ఇది మన అందరి సమస్యగా భావించి తమకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నేతలు వజ్రపు అప్పారావు, గుమ్మడి ప్రసాదు, సింగిరెడ్డి అచ్చారావు, కొంచెం జగన్నాథం, బీరబోయిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ అడపా వెంకట్రావుకు అస్వస్థత



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** జగ్గంపేట సీనియర్ ఆంధ్రప్రభ విలేఖరి, ఏపీయూడబ్ల్యూజే జగ్గంపేట నియోజకవర్గ అధ్యక్షులు అడపా వెంకట్రావు కొద్దికాలంగా అస్వస్థతకు గురై ఇంటి వద్ద వైద్యం పొందుతున్నారు.టిడిపి సీనియర్ నాయకులు, జగ్గంపేట తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు గురువారం ఆయనను గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట వాసుదేవ నగర్ లో పరామర్శించారు. వెంకట్రావు కాలికి ఇన్ఫెక్షన్ వచ్చి మోకాలి వరకు వాచిపోయింది. స్థానిక ఆదిత్య హాస్పిటల్ డాక్టర్ ఎంఎస్ బాలగంగాధర్ ఎమ్మెస్ జూలై 26వ తేదీ నుండి వైద్యం అందించారు. సుమారు 45 రోజులుగా ఇంటి వద్ద ఉండి వైద్యం పొందుతున్నారు. విషయం తెలిసిన మణి బాబు స్థానిక నాయకులతో కలిసి వెంకటరావును పరామర్శించారు. త్వరగా కోలుకుని మంచి ఆరోగ్యం పొందాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు రాయి సాయి, జగ్గంపేట మాజీ ఉప సర్పంచ్ చెలికాని హరిగోపాల్, మంతెన రవిరాజు,ఆర్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం ఛాంబర్ అధ్యక్షుడిగా కనికిరెడ్డి



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా రాజ్య పురస్కార్ గ్రహీత పోతంశెట్టి కనికిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక ఛాంబర్ భవనంలో ప్రస్తుత అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా విశ్వజననీ సూరిబాబు, కోశాధికారిగా మండవిల్లి నగేష్, ఉపాధ్యక్షులుగా కర్రి శ్రీనివాసరెడ్డి, మామిడిశెట్టి సోమరాజు, ఆకుల శివ, సంయుక్త కార్యదర్శులుగా కొవ్వూరి వంశీ కృష్ణారెడ్డి, నీలకంఠం, మన్యం ప్రదీప్, సంయుక్త కోశాధికారిగా కడించెర్ల నాగరాజు ఎన్నికయ్యారు. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గౌరవాధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ మాజీ అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి, లయన్ కొవ్వూరి వెంకటరెడ్డి, మల్లిడి వెంకటరెడ్డి, పడాల పాపిరెడ్డి, మన్యం పర్వత వర్ధనరావు, వివిధ ట్రేడుల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# మామిడి, జీడి మామిడి, తోటల సమగ్ర యాజమాన్య పద్ధతులు, తేనెటీగల పెంపకంపై శిక్షణా కార్యక్రమం




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రాజపూడి గ్రామంలో ఉద్యాన శాఖ మామిడి, జీడీమామిడి, తేన టిగల పెంపకంలో శాస్త్రీయ పంట నిర్వహణ పద్ధతులపై దృష్టి సారించి ఒక శిక్షణా కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ కార్యక్రమం రైతులను తెగులు నియంత్రణ, వ్యాధి నిర్వహణ, పండ్ల తోటల ఆరోగ్యం కోసం మెరుగైన సాంకేతిక పరిజ్ఞానాలతో సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కలవచర్లలోని కెవికె నుండి సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ (మొక్కల రక్షణ) రఘునందన్ ఎన్.వి. పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు. మామిడి, జీడిమామిడి పంటలలో సకాలంలో తెగులు, వ్యాధి నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పండ్ల తోటల ఉత్పాదకతను నిలబెట్టడానికి కత్తిరింపు, నేల, పోషక నిర్వహణ , నివారణ మొక్కల రక్షణ పద్ధతులతో సహా ఆఫ్-సీజన్ నిర్వహణ పద్ధతులను కూడా ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల తేనెటీగల పెంపకందారుడు రామరాజు ఇంటరాక్టివ్ సెషన్ కూడా నిర్వహించారు, పరాగసంపర్కాన్ని పెంచడంలో మరియు రైతుల ఆదాయాన్ని పెంచడంలో తేనెటీగల పెంపకం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు. సురక్షితమైన తేనెటీగల నిర్వహణ పద్ధతులపై ఆచరణాత్మక ప్రదర్శన నిర్వహించబడింది, ఇది పాల్గొనేవారిలో చాలా ఆసక్తిని రేకెత్తించింది. ఈ శిక్షణలో ఉద్యాన అధికారి, ఏ.శ్రీవల్లి రాజపూడి గ్రామ సర్పంచ్ బుసల విష్ణు మూర్తి, 15 మంది గ్రామ ఉద్యాన సహాయకులు, రాజపూడి పరిసర ప్రాంతాల నుండి 25 మంది రైతులు పాల్గొన్నారు.

### జాలెం దుర్గాప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మలపల్లి



**గండేపల్లి,మేజర్న్యూస్ :** మల్లేపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు జాలేం దుర్గా ప్రసాద్ అనారోగ్య కారణాలతో ఇటీవలే మృతి చెందారు.మల్లేపల్లి గ్రామంలో నిర్వహించిన దుర్గా ప్రసాద్ దశ దిన కర్మ కార్యక్రమంకి హాజరయ్యి వారి చిత్రపటానికి పూలు సమర్పించి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. పరామర్శించిన వారిలో రామకుర్తి నరసింహం,రాజు,కురుమల్ల నాగేశ్వరావు,ఎల్లపు దొరబాబు, అంకం ఓం కృష్ణ,అడబాల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 45 మెట్రిక్ టన్నులు యూరియా సిద్ధం

**– ఏవో చక్రధర్**



**రాజవొమ్మంగి,మేజర్న్యూస్:** మండలంలోని రాజవొమ్మంగి, జడ్డంగి రైతు సేవ కేంద్రాలలో 20.25 మెట్రిక్ టన్నులు యూరియా, డీలర్ల షాప్‌లో 24.75మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి చక్రధర్ తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా యూరియాను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఐటీ విభాగం కార్యదర్శి సునీల్ రెడ్డి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** వైసిపి రాష్ట్ర అనుబంధ ఐటీ విభాగం రాష్ట్ర కార్యద´ర్శిగా చింతా సునీల్ రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. అనపర్తి మండలం రామవర ంకు చెందిన చింతా సూర్యనారాయణ రెడ్డి అలియాస్ సునీల్ రెడ్డి గతంలో అనపర్తి నియోజకవర్గ పార్టీ ఐటి విభాగం అధ్యక్షు నిగా పనిచేశారు. కాగా ఐటీ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సునీల్ రెడ్డికి అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనా రాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సునీల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనపర్తి మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), నల్లమిల్లి మురళీమోహన్ బాల కృష్ణారెడ్డి, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి(పొలమూరు)ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు వైసీపీ నేతలు,కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీనివాసనగర్‌లో మహాన్నదానం



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఆదిదేవుడు మహాగణపతి నవరాత్రిల ఉత్సవాలు ముగింపు అనంతరం లింగంపర్తి రోడ్డు శ్రీనివాస నగర్‌లో భక్తులు ఏర్పాటు చేసిన ఏకదంతుని మండపం వద్ద తొమ్మిది రోజులు విశేష పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గణనాథుని మండపం వద్ద భక్తుల సహాయ సహకారాలతో 2000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ వినాయక చవితి 2వ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని, తొమ్మిది రోజులు ఉదయం,సాయంత్రం పూజలతో గణనాథుని పూజించడం జరిగిందని,గణపతి నిమజ్జనం అనంతరం నిమజ్జనం అనంతరం సుమారు 2000 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిం దని వారు అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

# సముద్ర తీర పరిరక్షణ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు







కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు కాకినాడ సముద్ర తీరప్రాంత పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొన్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేసారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు పర్యావరణ పరిరక్షణకు, ఓజోన్‌పొర పరిరక్షణకు మొక్కలు సహాయపడ తాయని, మానవమనుగడకు ఆధారమైన ప్రాణవాయువు చెట్లు నుండి లభ్యమవుతుంది. పెద్దతుఫానులు వచ్చినపుడు ఉప్పాడ పరిసర ప్రాంతాల కోతకు గురవుతుండటం తరుచుగా చూస్తుంటాము అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ 144 కి.మీ. కాకినాడ తీరప్రాంతాన్ని కాపాడటానికి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు తాడి మొక్కలను నాటే కార్యక్రమంలో తమ కళాశాలకు చెందిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారని తెలిపారు. మానవ మనుగడ పర్యావరణం పరిరక్షణ మీద ఆధారపడి ఉంటుందని ఆమె తెలిపారు. కమ్యూనిటీ సర్వీస్ ప్రోజక్ట్ అనే అకడమిక్ యాక్టివిటీ ద్వారా విద్యార్థులకు సర్వీస్ నేర్పించడం జరుగుతుంది, అదేవిధంగా విద్యార్థి దశనుంచే సర్వీస్ ఫర్ సొసైటీ అనే అలవాటు, అవగాహన విద్యార్థులకు చాలా అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ బి.సత్య పద్మజ, ఎపి కార్ప్స్ కోర్డినేటర్ కేసరి శ్రీనివాస్, 'ఆల్ ఈజ్ వెల్' ఫౌండర్ కిశోర్ కుమార్ తదితరులు మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కాకినాడ తీరప్రాంత పరిరక్షణకు తీరప్రాంతమంతా తాడి మొక్కలను నాటడం మొదలు పెట్టామని తెలిపారు. వివిధ దశలలో ఈ కార్యక్రమం జరుగుతుందని, తీరప్రాంతం కోతకు గురవకుండా పరిరక్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖదేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, ఎ.పి. కార్ప్స్ విభాగంవారు, ఫారెస్ట్ విభాగం వారు, ఆల్ ఈజ్ వెల్ ఫౌండేషన్ మెంబర్స్ మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

# తెలుగువారికి ఎక్కడ కష్టం వస్తే.. అక్కడ కూటమి ప్రభుత్వం ఉంటుంది

**– నేపాల్‌లో తెలుగు వారి కోసం సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి అమోఘం**

**– రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్** : ప్రపంచ దేశాల్లో ఉన్న తెలుగువారికి ఎక్కడ ఏ కష్టమొచ్చినా మేమున్నామంటూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నేపాల్‌లో చోటు చేసుకున్న రాజకీయ సంక్షోభం, ఇతర కారణాల వల్ల అక్కడ చిక్కుకుపోయిన తెలుగువారిందరినీ క్షేమంగా తిరిగి తీసు కొచ్చేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్ లు విశేషమైన కృషి చేశారని మంత్రి సుభాష్ అన్నారు. నేపాల్ లో తెలుగు వారి కష్టాలు తెలుసుకున్న మంత్రి లోకేష్ అనంతపురం జిల్లా పర్యటన రద్దు చేసుకుని పూర్తిస్థాయిలో పూర్తి సమయాన్ని వెచ్చించి తెలుగువారు క్షేమంగా తిరిగి వచ్చేందుకు కృషి చేశారన్నారు. వెంటనే బాధితులతో మాట్లాడి రియల్ టైం గవర్నెన్స్ సెంటర్ వార్ రూమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్‌గా మార్చి చర్యలు వేగవంతం చేశారన్నారు. అలాగే ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి చర్యలు ముమ్మరం చేశారన్నారు. సుమారు 255 మంది తెలుగు ప్రజలను ప్రత్యేక విమానంలో సురక్షితంగా తీసుకొచ్చి మానవతా విలువలు ఉన్న పార్టీగా మరోసారి నిరూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. సమన్వయంతో ఈ ప్రక్రియ సులభతరం అయిందని మంత్రి వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజలు పరాయి దేశంలో ఆపదలో ఉన్నారని తెలిసినా జగన్ రెడ్డి కనీసం స్పందించలేదని దుయ్యబట్టారు. కనీసం మానవతా దృక్పథంతో కూడా వ్యవహరించలేదని మండిపడ్డారు. ప్రభుత్వంపై విషం చిమ్మడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. మచ్చలేని నాయకు డిగా సీఎం చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, ఎస్.కె.పి. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, మేడిశెట్టి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, కవల నానాజీ, నారపురెడ్డి బలరాం పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ క్వారీ నిజాలు కోర్టులో తెలుస్తాం



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : క్వారీ వల్ల నష్టపోతున్న బాధితులు కోరితేనే ఆదివాసి సంక్షేమ పరిషత్ వారికి అండగా నిలబడిందని, డబ్బులు ఇచ్చి ప్రజల్ని మార్చగలరేమో కానీ, చట్టాల్ని మార్చలేరని, అన్ని నిజాలు కోర్టులో తేలుతాయని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పేర్కొన్నారు. గురువారం ఆదివాసీ సంక్షేమ పరిషత్ సభ్యులు రంపచోడవరం మండలం నరసాపురం గ్రామంలో మెటల్ క్వారీ వల్ల నష్టపోతున్న బాధితులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది నాన్ ట్రైబల్స్ నరసాపురం గ్రామస్తులను రెచ్చగొట్టి నిరంతరం ఆదివాసీ సమాజం కోసం పాటుపడుతున్న ఆదివాసీ సంక్షేమ పరిషత్ పై తప్పుడు ఆరోపణ చేయించడం సరికాదన్నారు. క్వారీ వలన నష్టపోతున్న బాధితులు తమను ఆశ్రయిస్తేనే తాము క్వారీ వల్ల జరుగుతున్న అక్రమాలపై బాధితులకు జరుగుతున్న నష్టం పై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్టు ఆయన తెలియజేశారు. క్వారీ వెనక ఉన్న కొంతమంది నాన్ ట్రైబల్స్ ఆదివాసులను రెచ్చగొట్టి తమపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని. క్వారీకి సంబంధించి ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఏనాడు ఎవరి దగ్గర రూపాయి ఆశించలేదన్నారు. ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేయిస్తే దీని వెనుక ఉన్న కుట్ర దారులకు తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఆదివాసీల అభివృద్ధి కోసమే ఆదివాసి సంక్షేమ పరిషత్ పాటుపడుతుందని, ఆదివాసుల్ని నష్టపరిచే విధంగా ఏ రోజు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం ప్రయత్నించలేదని, గ్రామంలో మొదట కొంతమంది గ్రామస్తులు క్వారీకి సంబంధించిన లెక్కలు అడగగా, బినామీలుగా వ్యవహరిస్తున్న కొంతమంది మీకు చెప్పవలసిన అవసరం లేదని, అదే గ్రామస్తులతో వాగ్వాదం చేయడంతో గ్రామస్తులు స్వయంగా ఆదివాసీ సంఘం ప్రమేయం లేకుండా ఐటిడిఏ రంపచోడవరంలో ఫిర్యాదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆ తర్వాత ఫిర్యాదుదారులను క్వారీ బినామీదారులు, దాని వెనకున్న నాన్‌ట్రైబల్స్ డబ్బులు ఇవ్వడానికి ప్రయత్నం చేశారని, అయినా లొంగకపోవడంతో అనేక విధాలుగా భయపెట్టే ప్రయత్నాలు చేశారని, ఈ తరుణంలోనే ఆ గ్రామంలో ఉన్న మరి కొంతమంది బాధితులు బయటకు వచ్చి ఫిర్యాదుదారులు క్వారీ వల్ల నష్టపోతున్న రైతులు, క్వారీ బాంబ్ బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు ధ్వంసమైన బాధితులు ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘాన్ని ఆశ్రయించారని, ఆ తర్వాత క్వారీపై జరిపిన పలు దర్యాప్తులలో సంఘం దృష్టికి అనేక అవకతవకలు వచ్చాయని, దాని ఆధారంగా నరసాపురం గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కొంతమంది చెప్పుడు మాటలు విని గ్రామస్తులు మొత్తం అనుభవించాల్సిన క్వారీ నిధులను గ్రామాల్లో కొంతమంది అనుభవిస్తూ వారి తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం సంఘంపై బురద చల్లడం సరికాదన్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆదివాసుల పక్షమే ఎప్పుడు ఉంటుందన్నారు. నిజనిజాలు అన్నీ త్వరలోనే కోర్టులో తేలుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబూరావు, డివిజన్ కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్, క్వారీ బాధితులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో వివేక వాణి కార్యక్రమం

**– యువత మానవతా దృక్పథంతో ముందుకు సాగాలి**

**– డాక్టర్ పార్థసారథి**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళా శాల( స్వయం ప్రతిపత్తి) ఎన్ఎస్ఎస్, రోటరాక్ట్ ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి వారిచే వివేక వాణి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. స్వామి వివేకానందుల వారు చికాగో సమావేశంలో ప్రసంగించిన రోజున పురస్కరించుకొని ఆదిత్య డిగ్రీ కళాశాలలో "వివేకవాణి" కార్యక్రమం జరిగింది. ఈ రక్తదాన ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ విద్యార్థులు మానవతా దృక్పథాన్ని అలవరచుకుని, ఆధ్యాత్మికతతో మెలగాలని అన్నారు. స్వామి వివేకానంద భావజాలాన్ని చదవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత స్వార్థ భావజాలం నుండి ఆధ్యాత్మిక భావజాలం వరకు ప్రయాణం చేయాలని అన్నారు. నరేంద్రనాథ్ దత్త శ్రీ రామకృష్ణ పరమహంస దగ్గర ఆధ్యాత్మిక బోధనలు నేర్చుకొని స్వామి వివేకానందగా మారిన విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళా శాలల సెక్రెటరీ డాక్టర్, కాకినాడ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సభ్యులు సూర్య, నందకిషోర్, వైస్ ప్రిన్సిపాల్ సత్యనా రాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికార ులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ గృహాల నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు సౌత్ జోన్ డి ఎస్పీ భవ్యకిషోర్ ఆధ్వర్యంలో ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎఫ్ సి ఐ గోడౌన్స్ పక్కన ఉన్నటువంటి రాజీవ్ గృహాలు నందు కార్డెన్ అండ్ చర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దీనిలో భాగంగా ఈ కాలనీలో నివసిస్తున్న ప్రతి ఒక్క రిని క్షుణ్ణంగా తనిఖీ చేసి వాళ్ళ ఆధార్ కార్డులను చెక్ చేసారు. ఎలా ంటి రికార్డ్సులేని పదమూడు మోటర్ వాహనాలను సీజ్ చేసారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సిబ్బంది, శక్తి టీమ్ సిబ్బ ంది మరియు స్పెషల్ పార్టీతోపాటు సౌత్ జోన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం కాజులూరు మండలం, ఆర్యవటంకు చెందిన సనపాల వెంకటేశ్వరరావు శ్యామల దంపతులు, వారి కుటుంబ సభ్యులు రూ.51,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి స్వామి చరిత్ర గురించి వివరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# ఎయిడ్స్‌పై అవగాహనకై 5కె మారధాన్





**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ నియంత్రణపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచు కోనేందుకు 5కె మారధాన్ రెడ్ రన్ ను డా. జె.నరసింహ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి మరియు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ & టీబి అధికారి డా. ఐ.ప్రభాకర్ గురువారం స్థానిక వివేకానంద పార్కు ముందు గేటు నుండి రామారావుపేట వరకు 5కె మారధాన్ రెడ్ రన్‌ను ఇరువురు జెండా ఊపి ప్రారభించారు. ఈ 5కె మారధాన్ రెడ్ రన్ ప్రారంభించిన అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ కాకినాడ జిల్లా యువతలో హెచ్.ఐ.వి./ఎయిడ్స్ వ్యాధి, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు మాదక ద్రవ్య దుర్వినియోగంపై అవగాహన పెంచేందుకు జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా, జిల్లా హెచ్.ఐ.వి./ఎయిడ్స్ విభాగము (దిశ) మరియు జిల్లా స్పోర్ట్స్ ఆథారిటీ వారి సమన్వయముతో జిల్లా 5కె మారధాన్‌రెడ్ రన్ నిర్వహించామన్నారు హెచ్.ఐ.వి, ఎయిడ్స్, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లు మాదక ద్రవ్య దుర్వినియోగంపై జిల్లా స్థాయి మార్టన్ 5 కె రెడ్ రన్, పోటీలను ఈరోజు వివేకానంద పార్కు ముందు గేటు నుండి రామారావు పేట వరకు ఉదయం 06 గంటల నుండి 09 గంటల వరకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మార్తాన్ 5కె రెడ్ రన్ ప్రభుత్వ/ప్రైవేటు డిగ్రీ కళాశాల నుండి 17 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్ధులు 90 మంది పాల్గొన్నారన్నారు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, పెన్షన్ సదు పాయం కూడా కల్పించిందని తెలిపారు. ఎయిడ్స్ వ్యాధి బారి పడకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.ఈ వ్యాధి పట్ల అవగాహన పెంచడం మానవ హక్కులను గౌరవించడం బాధితులకు మద్దతు తెలపడం వివక్షత చూపకుండా సమానంగా చూడండి అనే సందేశాన్ని పంచడం ఈ రెడ్ రన్ యొక్క ప్రధాన లక్ష్యమన్నారు ఈ రెడ్ రన్‌లో ప్రతి అడుగ ఒక జీవితాన్ని ప్రభావితం చేయగలదనీ, హెచ్.ఐ.వి. నివారణ మనందరి బాధ్యతని, ఈ వ్యాధి ప్రభావాన్ని వ్యూహాత్మక దశల శ్రేణి ద్వారా తగ్గించడమే లక్ష్యంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లా స్థాయి పోటీలలో పురుషులలో ప్రధమ బహుమతి ఆర్. శ్రీనివాస్, ఐడియల్ ఆర్ట్స్ & సైన్స్ డిగ్రీ కాలేజీ, కాకినాడ, ద్వితీయ బహుమతి పి.నానిబాబు, ఐడియల్ ఆర్ట్స్ & సైన్స్ డిగ్రీ కాలేజీ, కాకినాడ, స్త్రీలలో ప్రధమ బహుమతి సిహెచ్.అనిత, పి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కాకినాడ, ద్వితీయ బహుమతి వి.వాసంతి, ఆదిత్య డిగ్రీ కాలేజీ, కాకినాడ, థర్డ్ జెండర్‌లో ప్రధమ బహుమతి కె.రజియా. బ్రెడ్–తుని, ద్వితీయ బహుమతి ఎ.రజిని, చెంజెస్–కాకినాడ గెలుపొందారు. వీరి అందరికీ డా. జె.నరసింహ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి చేతులపై 5కె మారధాన్ రెడ్ రన్‌లో పాల్గొన్నవారి అందరికి సర్టిఫికేట్ లు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమలో డా. విల్సన్, జిల్లా మలేరియా అధికారి, డా. అరుణ, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్, పి. బాలాజీ, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్, ఎ.బుజ్జి బాబు, దిశ విభాగము జిల్లా ఎం & ఈ ఎం.వి.రత్నరాజు, ప్రీవెన్షన్ యూనిట్ ప్రాజెక్టు మేనేజర్ జి.రామానాయుడు, ఐ.సి.టి.సి., ఎ.ఆర్.టి., డి.ఎస్.ఆర్.సి., వివిధ స్వచ్ఛంద సంస్థలు, సి.ఎన్.పి. ప్లస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అండర్ 19 ఫుట్‌బాల్‌కు డాన్‌బోస్కో విద్యార్థులు ఎంపిక



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఈ నెల 22వ తేది నుంచి 24వ తేదీ వరకు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ అండర్ 19 విభాగమునకు డాన్ బోస్కో హైస్కూలుకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ జె.విద్యాసాగర్ తెలిపారు. తమ పాఠశాలకు చెందిన ఆర్.పవన్ కుమార్, ఎ.వినయ్ 10వ తరగతి విద్యార్థులు ఇరువురు ఈ నెల 10వ తేదీన రాజమండ్రి ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్ 19 బాలుర విభాగంలో జిల్లా స్థాయి ఎంపికలో చక్కటి ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ విద్యాసాగర్ తెలిపారు. ఇరువురు విద్యార్థులను పి.ఇ.టి శ్రీనివాసరావు, కరస్పాండెంట్ ఫాదర్ ఆర్.రేమల్ల థామస్, ప్రిన్సిపాల్ ఫాదర్ జె.విద్యాసాగర్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## తమిళనాడులో పరిశ్రమ ఏర్పాటుకి సన్నాహాలు

– ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న
ఆంధ్ర పారిశ్రామికవేత్త సత్తి శ్రీనివాస్ రెడ్డి




**అనపర్తి,మేజర్‌న్యూస్ :** అనపర్తి మండలం పొలమూరు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త,శ్రీ వెంకటేశ్వర హైజనిక్ ఫుడ్స్ అధినేత సత్తి శ్రీనివాసరెడ్డి తమ పరిశ్రమల విస్తరణలో భాగంగా తమిళనాడు రాష్టంలో పరిశ్రమ నెలకొల్ప నున్నట్టు తెలిపారు. తమిళనాడు రాష్ట్రంలో అరకోణం దగ్గర స్టూవార్ట్ మరియు హామ్లిన్ కార్బన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు తమిళనాడు ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం హోసూర్‌లో జరిగిన తమిళనాడు రైజింగ్ కార్యక్రమము ఒప్పందం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తమిళనాడులో పరిశ్రమలు స్థాపనకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఎమ్‌కె స్టాలిన్ పిలుపు మేరకు అక్కడ ప్రభుత్వంతో ఒప్పందం కుదిరినట్టు శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, రైస్ మిల్లర్స్ బంధువు మిత్రులు స్నేహితులు శ్రీనివాసరెడ్డికి అభినందనలు తెలియజేశారు.

# వృద్ధుడికి ప్రాణం పోసిన చేయూత



**కాకినాడ, మేజర్ న్యూస్ :** చేయూత సంస్థ ద్వారా ఎంతో మందికి కొత్త జీవితాలు ఇస్తూ ఆర్థికంగా ఆదుకోవడమే కాక విద్యాపరంగా కూడా చేయూతనిస్తూ మానవత్వం చాటుకుంటున్న సంస్థ ఆధ్వర్యంలో వృద్ధుడికి ప్రాణం పోసిన సంఘటన పట్ల రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డా. గోపీనాథ్, కాకినాడ జిల్లా విద్యాశాఖ అధికార బృందంతోపాటు నగర ప్రముఖులు ప్రశంసించిన సన్నివేశం పట్ల చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. వివరాలలోకి వస్తే.. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఫుట్‌పాత్‌పై ఎండకి ఎండి వానికి తడుస్తూ దోమలతో ఇబ్బంది పడుతున్న గత 15 రోజులుగా కొన ఊపిరితో తల్లడిల్లుతూ పడివున్న వ్యక్తి పరిస్థితిని స్థానికులు గుర్తించి "చేయూత" రవి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన రవి తన టీమ్‌ను అక్కడికి పంపి ఆ పెద్దాయనకి జుట్టు కత్తిరించి, స్నానం చేయించి, అంబులెన్స్ సౌకర్యం కల్పించి, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ కోశాధికారి శ్రీ ఆదిత్య హాస్పిటల్ అధినేత ఉదయ్ చక్రవర్తి సహకారంతో అత్యవసర చికిత్స చేయించారు. ఆదిత్య హాస్పిటల్ ఆవృద్ధుడికి తక్షణ వైద్యం అందించడం వల్ల ఆయనకు కొత్త జీవితం లభించింది. తరువాత కాకినాడ వృద్ధాశ్రమానికి తరలించగా డాక్టర్ ఫరా ఆయన పూర్తి బాధ్యతను స్వీకరించారు.

ప్రాణం కాపాడటమే కాదు, జీవితం వైపు దారి చూపిన మానవత్వానికి ఇది ఒక గొప్ప నిదర్శనంగా చేయూత సంస్థ కార్యదర్శి అలీమ్ ప్రస్తావించారు. సకాలంలో సంస్థ అధ్యక్షులు డాక్టర్ రవి కుమార్ స్పందించడమే కాక వైద్యుల బృందంతో చర్చించిన విధానంతో ఆ వ్యక్తికి కొత్త జీవితం కల్పించారు. ఆ వృద్ధుడి వివరాలు సేకరిస్తున్నామని, డాక్టరు ఫరా స్వీయ పర్యవేక్షణలో వైద్య సేవలు అందించడమే కాక సదుపాయాలు కూడా కల్పిస్తున్నారని అలీమ్ వివరించారు. సకాలంలో వృద్ధున్ని రక్షించామన్న ఆత్మతృప్తి చేయూత టీంతో పాటు అందరికీ కలిగిందని ఆయన చెప్పారు.

## టిడిపి బూత్ యూనిట్ క్లస్టర్ సమావేశం



**చింతూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ బూత్ యూనిట్ క్లస్టర్ సమావేశం గురువారం టిడిపి మండల అధ్యక్షుడు ఎం.డి జమాల్ ఖాన్ అధ్యక్షతన నిమ్మలగూడెం గ్రామంలో నిర్వహించారు. టిడిపి కార్యకర్తలు, యూనిట్ సభ్యులు రానున్న స్థానిక ఎన్నికల్లో పూర్తి అవగాహనతో పనిచేసే ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లి తెలుగుదేశం ప్రభుత్వ అభివృద్ధి విధి విధానాలను ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ పార్టీ ఎదుగుదలకు తోడ్పడాలని అధ్యక్షుడు జమాల్ ఖాన్ ఈ సందర్భంగా తెలిపారు. మండలంలో ఉన్న మౌలిక సమస్యలు ముఖ్యంగా రోడ్లు త్రాగునీరు వంటి వాటిపై ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో అందరూ ఐకమత్యంగా ఉండి విభేదాలకు తావు లేకుండా పార్టీ కోసం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలన్నారు. గిరిజన గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వ్యవసాయ రైతులకు సేంద్రియ ఎరువులు అందే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. పేగా గ్రామంలో రోడ్డు సమస్యలు ఇతర ప్రజా సమస్యలపై అధ్యక్షులకు దరఖాస్తులు ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు ఎండి జహంగీర్, ఇల్లా చిన్నారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు పి.సాల్మన్ రాజు, సొసైటీ అధ్యక్షులు చిట్టిబాబు, ఎంపీటీసీ వేగి చిన్న, క్లస్టర్ ఇంచార్జ్ ఓబులనేని నరసింహారావు, మాజీ సర్పంచ్ కరణం లక్ష్మణ్, సోడే శ్రీను, మంగ వేణి, పి.రామారావు, ముత్యాల శ్రీరామ్, చిన్న ముత్తయ్య, అనీగి చంద్రయ్య, బూత్, యూనిట్ క్లస్టర్ సభ్యులు పాల్గొన్నారు.


## యూరియా సరఫరా సమృద్ధిగా ఉంది

– జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజవోలు రైతు సేవా కేంద్రంలో గురువారం నిర్వహించిన ఔట్ రీచ్ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు మాట్లాడుతూ, జిల్లాలో యూరియా సరఫరా సమృద్ధిగా ఉందని, కొరత ఉన్నదన్న భావన కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. రైతులు ఎరువులను అవసరానికి మించి నిల్వ చేసుకోవడం వలన ఇతరులకు అందకపోవడం జరుగుతోందని తెలిపారు. ఎకరాకు 50 నుండి 60 కిలోల యూరియాతో సరిపోతుందని, అవసరానికి మించి వాడకూడదని రైతులకు సూచించారు. రైతులకు సక్రమంగా ఎరువులు అందించేందుకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక వినూత్న ఆలోచనతో ముందు కొచ్చారని, వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో ఉన్న 5– 6 రైతు సేవా కేంద్రాల ద్వారా, ఆయా ప్రాంతాల సాగు విస్తీర్ణం ఆధారంగా రైతులకు టోకెన్లు ఇచ్చి ఎరువులు పంపిణీ చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగిలో గురువారం జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫారెస్ట్ అధికారులు నిర్వహించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గుమ్మడి ఉషా రాణి ఆధ్వర్యంలో రేంజ్ కార్యాలయం వద్ద పందిళ్లపల్లి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ మేరకు ఫారెస్ట్ కార్యాలయం నుండి గ్రామ పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. అమరవీరులకు జోహార్ జోహార్, విధి నిర్వహణలో అశువులు బాసినపందిళ్లపల్లి శ్రీనివాసుకు జోహార్ జోహార్ అంటూ నినదించారు.